క్లుప్తంగా

పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

గండేడ్: మండలంలోని గోవింద్‌పల్లితండా పంచాయతీ భవన నిర్మాణానికి గురువారంతో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో చివరిరోజు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ రవీందర్‌నాయక్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీఈఓ శంకర్‌నాయక్, ఏఈ రాబర్ట్, సల్కర్‌పేట్, వెన్నాచేడ్ సర్పంచ్‌లు జితేందర్‌రెడ్డి, పుల్లారెడ్డి, ఉపసర్పంచ్ కుర్మయ్య, కార్యదర్శి హైమవతి పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించాలని వినతి

చిన్నచింతకుంట: మండలంలోని చిన్నవడ్డేమాన్ సమీపంలో చిన్నవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని చిన్నవడ్డేమాన్ గ్రామస్తులు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. చిన్నవాగుపై బ్రిడ్జి లేకపోవడంతో వర్షాకాలంలో వాగులో నీరు ప్రవహించినప్పుడు చిన్న వడ్డేమాన్, ఉంద్యాల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయన్నారు. అంతేకాక గ్రామానికి చెందిన దాదాపు 300 మంది రైతుల పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఏర్పడుతాయని వివరించారు. అందుకు చిన్న వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రైతులకు, గ్రామస్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. అమరేష్, నాగరాజు, రవీందర్, నాగార్జున పలువురు ఉన్నారు.

'గావ్ చలో అభియాన్' విజయవంతం చేయండి

మిడ్జిల్: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గ్రామాలలో ప్రజలకు వివరించేందుకు ఈనెల 10 నుంచి చేపట్టిన గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, గ్రామాలలో ప్రజల మద్దతు బీజేపీకి కూడగట్టే ప్రయత్నం చేయాలని కార్యకర్తలకు సూచించారు. రాజేశ్వర్, నరేందర్, తిరుపతి, రవీందర్, బుద్దన్న, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపిక

బాలానగర్: మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థిని గీతిక అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికైంది. జనవరి 28వ తేదీన హైదరాబాద్‌లో కరాటే బ్లాక్‌బెల్ట్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలవడంతో బంగారు పతకం సాధించినట్లు హెచ్‌ఎం నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గీతికను ఉపాధ్యాయులు, పలువురు అభినందించారు.

గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర

బాలానగర్: గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చొరవ చూపామని తిరుమలగిరి సర్పంచ్ కేష్లీ అన్నారు. గురువారం మండలంలోని తిరుమలగిరిలో ఇటీవలే సీసీ రోడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి రాఘవేందర్, జగన్ నాయక్, శ్రీశైలం, తిరుమలయ్య, రవి, రాజు భాస్కర్ పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

హన్వాడ: మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నవనీత ఎన్నికయ్యారు. ఈమేరకు ఆమెకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణయ్యయాదవ్ నియామకపత్రాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో యాదవరెడ్డి, బాబుయాదవ్, శంకర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా గురువారం డిమాండ్ చేశారు. ఆర్టీసీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తమ సొసైటీ తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి మెయిల్ ద్వారా వినతిపత్రం పంపించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని వేల సంఖ్యలోని ఆర్టీసీ కార్మికుల కుటుంబాలు శుభవార్త కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆర్టీసీ కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలు కలగలేదన్నారు. 2013 తర్వాత ఇప్పటి వరకు జీతాలు పెంచలేదన్నారు.

బ్రోచర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: కలాం డ్రీం ఫోర్స్ ఫౌండేషన్, పిల్లలమర్రి సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈనెల 4న మౌండ్ డేటా అకాడమి సహకారంతో ఒత్తిడి లేని ఇంటర్ విద్య ఐఐటీ, నీట్ సాధించడం ఎలా అనే అంశంపై నిర్వహించే అవగాహన కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను డీఈఓ ఆవిష్కరించారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని ప్యారడైజ్ ప్యాలెస్ నిర్వహించే కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయుడు శ్రీధర్ తెలిపారు.

రైతులకు రుణాలివ్వండి

మహమ్మదాబాద్: కోర్టు ఉత్తర్వులతో ఇటీవల మళ్లీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికకావడంతో గురువారం మంగంపేట్‌తండా వాసులు ఆయనను ఘనంగా సన్మానించారు. పంటరుణాలను రైతులకు సొసైటీ, బ్యాంకు ద్వారా ఇవ్వాలని కోరారు. మోతీరాం, సంతోష్‌నాయక్, రమేష్ నాయక్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు ప్రత్యేకాధికారులు


వెన్నాచేడ్ సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు

అడ్డాకుల: మండలంలోని 17 పంచాయతీలకు ప్రత్యేకాధికారులను కేటాయించారు. అడ్డాకుల, కాటవరానికి డీఎఫ్ఓ సత్యనారాయణ, పొన్నకల్, రాచాల, కందూర్‌కు ఎంపీడీఓ మంజుల, తిమ్మాయిపల్లి, రాంచంద్రాపూర్, తిమ్మాయిపల్లి తండాకు తహసీల్దార్ ఘన్సీరాం, శాఖాపూర్, సుంకరాంపల్లి, వర్నెకు ఏఈ ప్రదీప్, కన్మనూర్, ముత్యాలంపల్లి, బలీదుపల్లికి ఎంపీఓ శ్రీదేవి, గుడిబండ, పెద్దమునుగల్‌ఛేడ్, చిన్న మునుగల్‌ఛేడ్‌కు ఏఓ శ్రీనివాసులును కేటాయించారు.

మూసాపేట మండలంలో 15 పంచాయతీలకు ప్రత్యేకాధికారులను కేటాయించారు. ఇందులో మూసాపేట, సంకలమద్దికి ఏఈ లక్ష్మణ్‌గౌడ్, పోల్కంపల్లి, నందిపేటకు ఎంఈఓ రాజేశ్వర్‌రెడ్డి, జానంపేట, చక్రాపూర్, స్ఫూర్తితండాకు ఎంపీఓ సరోజ, మహ్మదుస్సేన్‌పల్లి, నిజాలాపూర్‌కు ఎంపీడీఓ స్వరూప, తుంకినీపూర్, తిమ్మాపూర్‌కు తహసీల్దార్ బ్రహ్మంగౌడ్, అచ్చాయపల్లి, దాసర్‌పల్లికి ఏఈ రాజు, కొమిరెడ్డిపల్లి, వేములకు ఏఓ రాజేందర్‌రెడ్డిలను కేటాయించారు.

గండేడ్: గురువారంతో సర్పంచ్, వార్డు సభ్యుల పదవీకాలం ముగియడంతో ఆయా గ్రామాల్లో వారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మండలంలోని వెన్నాచేడ్‌లో సర్పంచ్ పుల్లారెడ్డి, ఉపసర్పంచ్ కమల, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులను పంచాయతీ కార్యదర్శి కలీంతో పాటు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యులతో పాటు గ్రామస్తులంతా చక్కగా సహకరించారని తెలిపారు. దీంతో ఊహించని రీతిలో గ్రామాభివృద్ధి జరిగిందన్నారు.

ఒక్కో అధికారికి మూడు పంచాయతీలు

నవాబుపేట: మండలంలోని 54 గ్రామాలకు ఎంపీడీఓ, వ్యవసాయ అధికారి, తహసీల్దార్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన 18 మంది అధికారులను నియమించి వారికి 3 పంచాయతీల చొప్పున కేటాయించినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం నుంచి బాధ్యతలలో ఉంటారని ఎంపీడీఓ వివరించారు.

చిన్నచింతకుంట: మండలంలోని గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. చిన్నవడ్డేమాన్, ఏదులాపూర్, నెల్లికొండికి ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, సీతారాంపేట, ముచ్చింతలకు ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీరాంరెడ్డి, తిరుపలానపురం, పెద్దవడ్డేమాన్, ఉంద్యాలకు తహసీల్దార్ కృష్ణయ్య, బండర్‌పల్లి, లాల్‌కోట, పల్లమరికి ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, పర్దిపురం, అప్పంపల్లి, గోప్యానాయక్ తండాకు ఎంపీఓ అనిల్‌కుమార్, ధమగ్నాపురం, దాసర్‌పల్లి, గూడూర్‌కు మండల వ్యవసాయ అధికారి రాజేష్‌ఖన్న, అల్లిపురం, కురుమూర్తికి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రఘు, చిన్నచింతకుంట, అమ్మపురం, మద్దూర్‌కు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌ను నియమించారు.

హన్వాడ: మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండలంలోని ఆయా గ్రామాలకు ఎంపికైన ప్రత్యేకాధికారుల జాబితా గురువారం విడుదల చేశారు. శుక్రవారం నుంచి వారు ఆయా గ్రామాలకు ప్రత్యేకాధికారులుగా ప్రజలకు పాలనను అందించనున్నారు. మండలంలోని మొత్తం 35 గ్రామాలకు ప్రత్యేకాధికారులను నియమించారు. హన్వాడ మండల కేంద్రంతో పాటు ఇబ్రహీంబాద్, పుల్పోనిపల్లికి డీఆర్‌డీఓ యాదయ్య, నాగినోనిపల్లి, సల్లోనిపల్లికి డెయిరీ డీడీ కవిత, మాధారం, నాగంబాయితండా, దాచక్‌పల్లికి పీఆర్ ఈఓ సురేష్, యారోనిపల్లి, అత్యకుంట, దొర్రితండాకు గ్రౌండ్‌వాటర్ డీడీ రాజేందర్‌కుమార్, కొనగట్టుపల్లి, శేక్‌పల్లి, గుడ్డిమల్కాపూర్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ యాదయ్య, అమ్మాపూర్, అయోధ్యనగర్, గొండ్యాల్‌కు తహసీల్దార్ కిష్టునాయక్, రాంనాయక్‌తండా, ఎల్లంబాయితండా, తిరుమలగిరికి ఇరిగేషన్ ఏఈ తౌఫిక్‌హైమద్, పెద్దర్పల్లి, పల్లెమోని కాలని, ముని మోక్షంకు అగ్రికల్చర్ ఏఓ కిరణ్‌కుమార్, రామన్నపల్లి, ఏనెమీదితండాకు అడిషనల్ డీఆర్‌డీఓ సద్గుశారద, కిష్టంపల్లి, కిష్టంపల్లిగేట్‌తండా, వేపూర్‌కు ఎంపీడీఓ ధనుంజయగౌడ్, వెంకటమ్మకుంటతండా, ఎర్రగట్టుతండా, లింగన్నపల్లి, బుద్దారంకు అడిషనల్ డీఆర్‌డీఓ జకియాసుల్తానా, టంకర, కారంతండా, కొత్తపేటకు ఎంపీఓ వెంకట్‌రెడ్డిని నియమించారు.

గండేడ్, మహమ్మదాబాద్ మండలాలకు..

గండేడ్/మహమ్మదాబాద్: గండేడ్, మహమ్మదాబాద్ మండలాల్లోని 49 పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లు నియమితులయ్యారు. ఉమ్మడి గండేడ్ మండలంలోని వెంకట్‌రెడ్డిపల్లి, కంచన్‌పల్లి, మహమ్మదాబాద్‌కు స్పెషల్ ఆఫీసర్‌గా ట్రైబల్ వెల్ఫేర్ డీటీడీఓ ఛత్రునాయక్, వెన్నాచేడ్, మంగంపేట్, మంగంపేట్ తండాకు డివిజన్–1 ఇరిగేషన్ ఈఈ లియాఖత్ హుస్సేన్, పంచాంగల్‌తండా, పెద్దవార్వాల్, రంగారెడ్డిపల్లికి గండేడ్ తహసీల్దార్ నాగలక్ష్మి నియమితులు అయ్యారు. ఆముదాలగడ్డ తండా, అన్నారెడ్డిపల్లి, బల్సూర్‌గొండకు ఇరిగేషన్ డివిజన్–2 డిప్యూటీ ఈఈ వెంకటరమేష్, చిన్నాయిపల్లి, చిన్నవార్వాల్, చెన్నాయిపల్లితండాలకు గండేడ్ వ్యవసాయాధికారి ఫనీషా, కొండాపూర్, చౌదర్‌పల్లి, ధర్మాపూర్‌కు ఇరిగేషన్ డివిజన్–2 డిప్యూటీ ఈఈ మనోహర్, రుసుంపల్లి, సంగాయిపల్లి, షేక్‌పల్లికి గండేడ్ ఎంపీఈఓ శంకర్‌నాయక్ కేటాయించారు. గోవింద్‌పల్లి తండా, ఎల్కిచెరువు తండా, గువ్వనికుంట తండాలకు ఇరిగేషన్ డివిజన్–1 డిప్యూటీ ఈఈ శ్రీలత, అంచన్‌పల్లి, ఆశిరెడ్డిపల్లి, గండేడ్‌లకు జిల్లా ఆడిటర్ ఆఫీసర్ శ్యాంసుందర్, కొంరెడ్డిపల్లి, సాలార్‌నగర్, సల్కర్‌పేట్‌కు గండేడ్ పీఆర్ ఏఈ రాబర్టు, జూలపల్లి, జిన్నారం, జిన్నారంతండాలకు గండేడ్ ఎంఈఓ వెంకటయ్య, కష్టాపూర్, పగిడ్యాల్, చౌదర్‌పల్లి తండాలకు ఫిషరీస్ ఏడీ రాధారోహిణి, దేశాయిపల్లి, జక్లపల్లి, కొలిమికుచ్చ తండాలకు బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరను నియమించారు. మన్సూర్‌పల్లి, మన్సూపల్లి తండా, మొకర్లాబాద్‌లకు మహమ్మదాబాద్ తహసీల్దార్ ఏసయ్య, ముందలితండా, గాధిర్యాల్, నంచర్లకు మహమ్మదాబాద్ పీఆర్ఏఈ మతీన్, లింగాయిపల్లికి ఎస్ఎల్ఆర్ ఏడీ కిషన్‌రావు, రెడ్డిపల్లి, జానంపల్లి, జంగంరెడ్డిపల్లికి ఇరిగేషన్ ఏఈ తులసీరాంలు నియమితులు అయ్యారు.

విద్యార్థుల భవిష్యత్‌కు పునాదులు


మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: విద్యార్థుల భవిష్యత్‌కు పాఠశాలలో బలమైన పునాదులు వేయాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 11 పాఠశాలలకు చెందిన 557 మంది విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బడుల్లో మంచి వసతులు, సదుపాయాలు ఉంటే విద్యార్థులు మంచి విద్య అందుతుందని, అందుకోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఎస్సెస్సీ చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు డిజిటల్ కంటెంట్ మెటీరియల్ అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్సెస్సీ చదువుతున్న విద్యార్థులు పూర్తి సమయం చదువులపై కేటాయించి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేసేందుకు నిధులు కేటాయిస్తామని, పాఠశాలల అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి రూ.2కోట్లు ఖర్చు చేసేందుకు అనుమతిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ రవీందర్, ఏఎంఓ శ్రీనివాస్, బాలుయాదవ్, రాజేందర్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, హనీఫ్ అహ్మద్, హెచ్‌ఎం దత్తు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎంపీ స్థానానికి దరఖాస్తు



స్టేషన్ మహబూబ్‌నగర్: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్‌కుమార్ గురువారం గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. 34 ఏళ్ల నుంచి పార్టీలో చురుగ్గా పనిచేస్తూ పార్టీ పటిష్టత కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ కమిటీలో పలు పదవులు చేపట్టానని పేర్కొన్నారు. సేవలను గుర్తించి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

కేసీఆర్‌ను కలిసిన మాజీ మంత్రి



మహబూబ్‌నగర్ న్యూటౌన్: గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సమ్మె నోటీసు అందజేత



జడ్చర్ల టౌన్: జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 16న చేపట్టేబోయే గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహమూద్‌షేక్‌కు సీఐటీయూ రాష్ట్ర నాయకుడు కిల్లెగోపాల్ నేతృత్వంలో సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్‌లుగా మారుస్తూ నిర్ణయం తీసుకోవటం వల్ల కార్మికులు పర్మనెంట్ కాకుండా అన్యాయానికి గురవుతున్నారన్నారు. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్, ప్రసూతి చట్టం, గ్రాట్యుటీ లాంటి సదుపాయాలను సైతం కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఇలాంటి చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వెట్టిచాకిరి చేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో తెలుగు సత్తయ్య, కృష్ణ, మహేష్, కృష్ణ, వెంకటేష్, అంజమ్మ, దేవమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

దేవరకద్ర: కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన పంచాయతీ కార్మికులు గురువారం సమ్మె నోటీసును ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్‌కు ఇఫ్టూ జిల్లా కార్యదర్శి సాంబశివుని ఆధ్వర్యంలో కార్మికులు ఈ నెల 16న జరిగే సమ్మెకు సంబంధించి విధులను బహిష్కరిస్తున్నట్లు నోటీసును అందజేశారు. కార్యక్రమంలో రాజు, బాల్‌రాజు, అంజమ్మ, లక్ష్మి, వెంకటేష్, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర: ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నార్లోనికుంట్లలో పంచాయతీ భవనం, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆరు గ్యారంటీలను అమలు చేసే విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని, ఇప్పటికే రెండు గ్యారంటీలను ప్రజలకు అందించిందని, త్వరలో మరో రెండు గ్యారంటీలను అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రోజే సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని తెలిపారు. ఇప్పటికే కేవలం అరవై రోజులు మాత్రమే అయ్యిందని ఇంకా సమయం ఉన్నదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, ఇందులో అపోహ పడాల్సిన అవసరం లేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు గ్రామాల వారీగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. మండలంలోని చిన్నరాజమూర్‌లో ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం వారు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలోని హైమాస్ట్ లైట్లను ప్రారంభించి సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు రామాంజనేయులు, జయమ్మ, నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, అంజల్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, భరత్, గోవర్ధన్, గోపాల్, ఫారూఖ్, ఉసేనప్ప, చందుగౌడ్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో మూడోసారి మోదీ సర్కార్


సల్లోనిపల్లిలో బీజేపీ నాయకులతో మిథున్‌రెడ్డి

హన్వాడ: కేంద్రంలో మూడోసారి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో బీజేపీ సర్కార్ అధికారంలోకి వస్తుందని బీజేపీ నాయకుడు ఏపీ మిథున్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని సల్లోనిపల్లిలో మాట్లాడుతూ.. కేంద్రంలో మళ్లీ మోడీ సర్కార్ రాబోతుందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వివరించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపి బలపరిచే అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెంకటయ్య, రఘురాంగౌడ్, కిరణ్ కుమార్‌రెడ్డి, శ్రీను, శ్రీధర్, సూర్యఅరవింద్, ఉదయ్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మిథున్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలో విశ్వకర్మయోజన పథకం దరఖాస్తులకు ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. విశ్వకర్మ యోజన కింద కేంద్రప్రభుత్వం రూ.3లక్షల రుణ సదుపాయాన్ని కల్పించిందని, సులభ వాయిదా పద్ధతిలో రుణగ్రహీతలు చెల్లించి ఆర్థిక పురోగతిని సాధించాలని ఆయన సూచించారు.

అత్యధిక స్థానాల్లో బీజేపీ గెలుపు ఖాయం

పాలమూరు: రాబోయో పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీజేపీ అత్యధిక సీట్లు గెలువడంతో పాటు మూడోసారి మోడీ ప్రధాన అవుతారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, బీజేపీ నాయకుడు మిథున్‌రెడ్డి అన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం పట్టణ అధ్యక్షుడు నారాయణయాదవ్ ఆధ్వర్యంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.

రైస్, ఆయిల్ మిల్ కార్మికుల కమిటీ ఎన్నిక

మహబూబ్‌నగర్ న్యూటౌన్: రైస్, ఆయిల్ మిల్ కార్మికుల యూనియన్ జిల్లా కమిటీని జిల్లా 5వ మహాసభల సందర్భంగా ఎన్నుకున్నట్లు కొత్త అధ్యక్షుడు వెంకటేష్, గురువారం తెలిపారు. ఉపాధ్యక్షులుగా నర్సింహులు, శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శిగా ఆర్.కొండన్న, సహాయ కార్యదర్శులుగా దాసు, చెన్నయ్య, కోశాధికారిగా యాదయ్య, సభ్యులుగా నర్సింహులు, రాములు, చంద్రయ్యగౌడ్, లాలన్‌యాదవ్, అనిల్, రాఘవేందర్, కృష్ణయ్య, ఆశన్నలతో పాటు కోఆప్షన్ సభ్యులుగా శ్రీనివాస్‌రావును ఎన్నుకున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ హయాంలోనే పల్లెల అభివృద్ధి


అన్నాసాగర్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

అడ్డాకుల: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పల్లెల అభివృద్ధి జరిగిందని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో పదవి కాలం పూర్తి చేసుకున్న సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు గురువారం భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లోని తన నివాసంలో ఆయన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఇంటింటికీ నల్లాలు, శ్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతివనాలు, రైతు వేదికలు, రైతుబంధు, రైతు బీమా, పల్లె దవాఖానాలు వంటి అనేక పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో సర్పంచ్‌ల పాత్ర కీలకమైందన్నారు. కార్యక్రమంలో భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, ఎంపీపీలు కదిరె శేఖర్‌రెడ్డి, కళావతి, మౌనిక, రమాదేవి, జెడ్పీటీసీలు ఇంద్రయ్యసాగర్, రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక తదితరులు ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన


జానంపేటలో అవగాహన కల్పిస్తున్న కళాకారులు

అడ్డాకుల: మూసాపేట మండలం జానంపేటలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ద్వారా నాబార్డు సహకారంతో గురువారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఎంవీ రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాకారులు మహేష్, విజయ్ ప్రధానమంత్రి జనతి ఆదివాసి న్యాయ మహా అభియాన్(జన్‌మన్) కార్యక్రమం, బ్యాంకు ద్వారా అందే రుణాలు, బీమా పథకాలు, పొదుపు సంఘాల గురించి ప్రచారం చేశారు. అదేవిధంగా ఆటాపాటలతో సైబర్ నేరాల గురించి వివరించారు. కార్యక్రమంలో మూసాపేట ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ గోపాల్‌నాయక్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల అభివృద్ధికి భాగస్వాములు కావాలి


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అప్పియా చిన్నమ్మ

జడ్చర్ల టౌన్: ఈనెల 21, 22 తేదీల్లో న్యాక్ బృందం కళాశాల సందర్శనకు వస్తుంన్నదున కళాశాల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని డా.బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ అప్పియాచిన్నమ్మ పిలుపునిచ్చారు. గురువారం కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కళాశాలలో విద్యార్థుల ప్రగతికోసం తీసుకుంటున్న చర్యలు వివరించారు. అలాగే ఇంటి వద్ద తల్లిదండ్రుల పాత్ర ఎలా ఉండాలో అవగాహన కల్పించారు. కళాశాలకు న్యాక్ బృందం రెండవ దఫా వస్తున్నందున 21న తప్పనిసరిగా రావాలని కోరారు. కళాశాలకు అత్యుత్తమ గ్రేడ్ పొందేందుకు మీ వంతు సహకారం అందించాలన్నారు.

న్యాయ యాత్రను విజయవంతం చేయండి


బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఫయాజ్ తదితరులు

స్టేషన్ మహబూబ్‌నగర్: సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి ఈనెల 19, 20, 21 తేదీల్లో మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో న్యాయయాత్ర చేపడుతున్నారని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం చైర్మన్ మహ్మద్ ఫయాజ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర స్ఫూర్తితో పార్లమెంట్ పరిధిలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడోయాత్రలో ఏ విధంగా ప్రజలు పాల్గొని మద్దతు పలికారో ఈ యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపొందుతారని, మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ న్యాయయాత్ర బ్రోచర్లను ఆవిష్కరించారు. సమావేశంలో ఫక్రుద్దీన్ ఖురేషి, ఫాపైసల్, పీర్ సాధిక్, మహ్మద్ ఫహీం, ఖాజపాష, మహ్మద్ జియా, పాష తదితరులు పాల్గొన్నారు.

ఇది పూర్తిగా ఫేక్ బడ్జెట్

స్టేషన్ మహబూబ్‌నగర్: కేంద్రం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పూర్తిగా ఫేక్ అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ గురువారం ప్రకటనలో విమర్శించారు. ఎన్నికల సమయంలో ఈ బడ్జెట్‌లో పేద, మధ్యతరగతి ప్రజలకు ఏమైనా మేలు జరుగుతుంది అనుకున్నారని, కాని ఇది ఆ వర్గాలను పూర్తిగా నిరాశపరిచిందని తెలిపారు. ఏడాదికి 2కోట్లు ఉద్యోగాలు కల్పిస్తామన్న ప్రభుత్వం బడ్జెట్‌లో ఉద్యోగాల కల్పనను మరిచిపోయారని ఆరోపించారు. రూ.34లక్షల కోట్లను ధన్ జన్ కింద పంపిణీ చేశామని ప్రకటించారని, ఇది వాస్తవానికి దూరంగా ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కోసం బడ్జెట్‌లో ఎలాంటి కార్యక్రమాలు లేవని పేర్కొన్నారు.

రేపు చలో ఢిల్లీ

మహబూబ్‌నగర్ న్యూటౌన్: బీజేపీ ప్రభుత్వం తెచ్చిన కొత్త జాతీయ విద్యావిధానం 2020 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3న పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం ప్రకటనలో తెలిపారు. లౌకిక, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందామని, అబద్ధపు, అరాచక, ఉన్మాదాన్ని అంతం చేద్దమని పిలుపునిచ్చారు. చలో ఢిల్లీ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

వివేకానంద ఆశయసాధనకు కృషి

కోయిల్‌కొండ: యువత వివేకానంద ఆశయసాధనకు కృషి చేయాలని ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ సభ్యుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలకేంద్రంలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరణలో వారు పాల్గొని మాట్లాడారు. వివేకానందుడు సూచించిన మార్గంలో యువత నడవాలని వారు కోరారు. కృష్ణయ్య, కల్పన, గంగన్న, గోపాల్, రాము, శ్రీనివాస్‌రెడ్డి, రవి, రాజ్‌కుమార్, రాజు, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలపై దృష్టి సారించాలి

నవాబుపేట: తాగునీటి సమస్యలపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాస్ సూచించారు. గురువారం ఆయన మండలంలోని యన్మన్‌గండ్ల, మల్కాపూర్, కొత్తపల్లి, లింగంపల్లి పంచాయతీలతో పాటు ప్రాథమిక పాఠశాలలు ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవికాలం పూర్తి కావటంతో గ్రామాల నిర్వహణ బాధ్యత కార్యదర్శులు చూసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో తాత్కాలిక మరమ్మతు ఉంటే సమాచారం అందించాలని, వేసవిని దృష్టిలో ఉంచుకుని కార్యాచరణ రూపొందించాలన్నారు. అలాగే పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు.

వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు



దేవరకద్ర: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ ఢిల్లీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. మొత్తం ఐదు పాఠశాలల నుంచి 29 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలలో చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తామని సంస్థ నిర్వహణ ప్రతినిధులు పీకే శర్మ, వెంకట్రాంరెడ్డి తెలిపారు. వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో విజేతలకు నిర్వాహకులు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉపాధ్యాయులు తస్లీమా, పావని, మల్లేష్, యుగంధర్‌రెడ్డి, రామ్మోహన్ పాల్గొన్నారు.

రేపు రక్తదాన శిబిరం

జడ్చర్ల టౌన్: మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదినం పురస్కరించుకుని శనివారం పట్టణంలో రక్తదాన శిబిరం విజయవంతం చేద్దామని మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున రక్తదానం చేయాలని కోరారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు రెడ్‌క్రాస్, ఎస్‌వీఎస్, ప్రభుత్వ ఆస్పత్రుల వారు రక్తం సేకరిస్తారని